క్లుప్తంగా

పోలీసులకు ఉత్తమ పురస్కారాలు



మంత్రి వేణు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న సీఐ మంగాదేవి

ధవళేశ్వరం: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ధవళేశ్వరం పోలీసులకు పురస్కారాలు లభించాయి. రాజమహేంద్రవరంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ చేతుల మీదుగా ధవళేశ్వరం సీఐ కె.మంగాదేవి ప్రశంసా పత్రం అందుకున్నారు. ఏఎస్సై జి.వెంకటేశ్వరరావు, కానిస్టేబుల్ జీవీ ప్రసాద్ సేవా పతకాలను అందుకున్నారు. ఎస్సై కేశవరావు, కానిస్టేబుల్ పి.రమేష్, పి గౌరీలకు ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు.

కొనసాగుతున్న నృత్య నీరాజనం

సీటీఆర్ఐ: రాధాకృష్ణ సంగీత నృత్య కళాక్షేత్ర ఆధ్వర్యంలో సంపూర్ణ భారత యాత్ర దిగ్విజయంగా ఐదో రోజుకు చేరుకుంది. మంగళవారం శ్రీశైలం నుంచి అమరావతికి చేరుకున్న కళాక్షేత్ర విద్యార్థులు అమరేశ్వరస్వామి సన్నిధిలో నృత్యం చేశారు. అనంతరం సాయంత్రానికి శ్రీకాళహస్తీ చేరుకుని కాళహస్తీశ్వర దేవస్థానంలో నృత్య నీరాజనం చేశారు. ఈ సందర్భంగా కళాక్షేత్ర నిర్వాహకుడు డాక్టర్ జీబీ నారాయణ మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో ఈనెల 11న ప్రారంభించిన యాత్ర మంగళవారం శ్రీకాళహస్తీ చేరుకుందన్నారు. కార్యక్రమంలో జి.లక్ష్మీ దీపిక తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వితరణ

రాజమహేంద్రవరం రూరల్: బొమ్మూరులోని ఇవాంజలికల్ హెల్పింగ్ హ్యాండ్ లెప్రసీ కాలనీలోని రోగులకు మంగళవారం ది జాంపేట దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దుప్పట్లు, స్టీలు డబ్బాలు, బిర్యానీ ప్యాకెట్లు, అరటి పండ్లు పంపిణీ చేశారు. అధ్యక్షుడు పింజెర్ల సూర్య ప్రభాకరరావు, సెక్రటరీ నల్లా శివ శంకరరావు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్ఈబీ అధికారులకు ప్రశంసాపత్రాలు



సర్వీస్ మెడల్స్ సాధించిన సిబ్బందితో జిల్లా ఎస్ఈబీ ఆఫీసర్ సోమశేఖర్

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ పిట్లా సోమశేఖర్, ఆరుగురు సిబ్బందికి రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, కలెక్టర్ కె.మాధవీలత ప్రశంసాపత్రాలు అందించారు. అలాగే కమిషనర్ ఆఫ్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోలో మూడేళ్లు పనిచేసిన 71 మంది సిబ్బందికి సర్వీస్ మెడల్స్ ప్రదానం చేశారు. ఆరుగురు ఇన్‌స్పెక్టర్లు, ఎనిమిది మంది ఎస్సైలు, 11 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 46 మంది కానిస్టేబుళ్లకు సోమశేఖర్ వీటిని అందజేశారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

కడియం: స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో సుమారు 40 – 45 ఏళ్ల వ్యక్తి మృతదేహం లభ్యమైందని రైల్వే పోలీసులు తెలిపారు. అతడి ఒంటిపై నలుపు రంగు ఫ్యాంటు, షర్టు ఉన్నాయన్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి మృతదేహాన్ని తరలించామన్నారు. అతడి ఆచూకీ తెలిసిన వారు 94914 44022, 94406 27551 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

రూట్ పరిశీలన

కడియం: టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మండపేట నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆలమూరు మండలం మడికి మీదుగా దుళ్ల, ఏడిద రోడ్డు ద్వారా మండపేట చేరుకుంటారని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. ఈ మేరకు ఆయన పార్టీ నాయకులతో కలిసి మంగళవారం రూట్‌ను పరిశీలించారు. ఈ నేపథ్యంలో దుళ్ల సెంటర్‌లో స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఆయన వెంట ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్, టీడీపీ నాయకులు ఉన్నారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

సీతానగరం: మండల కేంద్రమైన సీతానగరం పంచాయతీ పరిధిలోని వెలమపేటకు చెందిన బండారు సుదర్శన పోశియ్య (51) మంగళవారం పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఏఎస్సై సమర్పణరావు తెలిపారు. పోశియ్యకు షుగర్ వ్యాధి ఉండడంతో మద్యం తాగడం మానేయాలని భార్య వెంకటలక్ష్మి, కుమారుడు వెంకటేశ్వరరావు మందలించారు. దానితో మనస్తాపం చెందిన పోశియ్య ఇంటివద్ద ఉన్న పురుగు మందును ఉదయం 7.30 గంటల సమయంలో తాగేశాడు. వెంటనే అతడిని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లగా, సాయంత్రం 4 గంటలకు మృతి చెందాడు.



మెయిన్ రోడ్డులో జెండా వందనం చేస్తున్న డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు



కార్పొరేషన్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న కమిషనర్ దినేష్ కుమార్, రుడా చైర్‌పర్సన్ షర్మిలారెడ్డి



మాట్లాడుతున్న జిల్లా జడ్జి గంధం సునీత



హుకుంపేట సొసైటీలో మాజీ సైనికులకు సత్కారం



వైఎస్సార్ సీపీ రూరల్ నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో పాల్గొన్న నాయకులు

మహనీయుల త్యాగం.. స్వాతంత్య్ర ఫలం

- ఎంపీ భరత్ రామ్
- ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవం
- పలుచోట్ల జాతీయ పతాకాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



ఎంపీ కార్యాలయంలో జాతీయ పతాకానికి గౌరవ వందనం చేస్తున్న ఎంపీ భరత్ రామ్, సిటీ కోఆర్డినేటర్ గూడూరి శ్రీనివాస్



కంబాలచెరువు సెంటర్లో చిన్నారికి స్వీటు తినిపిస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

రాజమహేంద్రవరం రూరల్: ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగా సిద్ధించిన స్వాతంత్య్రాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. స్థానిక వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలోని ఎంపీ కార్యాలయం ఆవరణలో మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీ భరత్ రామ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ మహాత్ముల ఆశయ సాధనకు దర్పణం పట్టేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం రూరల్: వైఎస్సార్ సీపీ రూరల్ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ ఆధ్వర్యంలో స్వాతంత్య్ర వేడుకలు నిర్వహించారు. ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్‌పర్సన్ గిరిజాల రామకృష్ణ తులసి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. హితకారిణి సమాజం డైరెక్టర్ దేవులపల్లి సరితారాణి, జేసీఎస్ ఇన్‌చార్జి రాజమౌళి, పెయ్యల రాజేష్, అంగాడ సత్యప్రియ, పెనుమాక సునీల్ పాల్గొన్నారు.

- బొమ్మూరు జీపీఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైఎస్సార్ సీపీ సాంస్కృతిక విభాగ రీజనల్ కోఆర్డినేటర్ ఆశ నాగులపల్లి, మాజీ ఉపసర్పంచ్ దాకే శ్రీను, పార్టీ నాయకులు యెనుముల త్యాగరాజు, కాకులపాటి కుమార్ పాల్గొన్నారు. బొమ్మూరులోని వైఎస్సార్‌టీయూసీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ముద్దాల అను జాతీయపతాకం ఎగురవేశారు. హుకుంపేట సొసైటీలో మాజీ సైనికులను సత్కరించారు.
- బొమ్మూరులోని ఓఎంసీ సర్కిల్ 220 కేవీ సబ్‌స్టేషన్ ఆవరణలో ఏపీ ట్రాన్స్‌కో డీఈ రాయుడు రమేష్ ఆధ్వర్యంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ ఏ.గురుబాబు జాతీయజెండాను ఎగుర వేశారు. కవలగొయ్యిరోడ్‌లోని దివ్యూచర్ కిడ్స్ స్కూల్లో డైరెక్టర్ యేలేటి రవిబాబు జెండా వందనం చేశారు.
- కొంతమూరులోని మదర్సాలో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి జెండాను ఆవిష్కరించారు.
- ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మండల బీజేపీ ఆధ్వర్యంలో వెంకటగిరి మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి పాఠశాల నుంచి హరిహర క్షేత్రం వరకూ 108 అడుగుల జాతీయజెండాతో ర్యాలీ నిర్వహించారు.

కడియం మండలంలో..

కడియం: జేగురుపాడులో వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ యాదల సతీష్‌చంద్ర స్టాలిన్ జాతీయ జెండాను ఎగురవేశారు. కడియపులంకలోని సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షుడు మల్లు పోలరాజు, కడియం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్, వేమగిరి సొసైటీ కార్యాలయం వద్ద అధ్యక్షుడు వెలుగుబంటి అచ్యుతరామ్, కడియపులంక సొసైటీ కార్యాలయం వద్ద చైర్మన్ తిరుమలశెట్టి శ్రీను, వేమగిరిలో ప్రత్తిపాటి నల్లరాజు, కడియపులంక బీఆర్ అంబేడ్కర్ సెంటర్‌లో మార్గాని సత్యనారాయణ జాతీయ జెండాలను ఎగురవేశారు.

- జనసేన పార్టీ ఆధ్వర్యంలో కడియంలో జాతీయ జెండాను ఎగురవేసారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద స్వాతంత్య్ర వేడుకలు జరిగాయి.
- పొట్టిలంకలో శాప్ డైరెక్టర్ భీమిరెడ్డి నాగేంద్ర, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, కామిరెడ్డి రాంబాబు పాల్గొన్నారు.
- కడియం ఉన్నత పాఠశాలలో పార్టీ రాష్ట్రకార్యదర్శి గిరజాల వీర్రాజు పాల్గొని స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను వివరించారు. ఎస్ఎంసీ చైర్మన్ శనివాడ లక్ష్మి, హెచ్ఎం టి.సత్యనారాయణ పాల్గొన్నారు.
- కడియం బొబ్బిలి బ్రిడ్జి సెంటర్‌లో తుమ్మ సుబ్బరాజు మిత్రబృందం నూతనంగా నిర్మించిన పతాక స్తూపం వద్ద ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కడియం బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో దేవీచౌక్ వద్ద పతాకావిష్కరణ జరిగింది.

జిల్లా కోర్టు ఆవరణలో..

కంబాలచెరువు: కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

- జిల్లా పోలీసు కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ ఎస్ఆర్.రాజశేఖర్ రాజు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాఘవ కుమారి, ఆర్ట్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామచంద్రరావు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.
- తాడితోట సమీపంలోని చందన నాగేశ్వరరావు మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాలలో మాగ్న హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ చందన పర్వత వర్ధిని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

ఐక్యతను చాటే వేడుక

రాజమహేంద్రవరం సిటీ: భారతీయుల ఐక్యతను చాటే పండగ స్వాతంత్య్ర దినోత్సవమని ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. నగరంలోని పలుచోట్ల ఆయన జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, మాజీ కార్పొరేటర్ గూడూరి రాధిక, మింది నాగేంద్ర, నగర మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, సిటీ యూత్ అధ్యక్షుడు పీతా రామకృష్ణ పాల్గొన్నారు. గీతా అప్సరా థియేటర్ వెనుక హజరత్ వలీ జల్ జలీషా షాదీఖానా వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎంపీ భరత్ రామ్ ప్రారంభించారు. రాజమహేంద్రవరం మొబైల్ టెక్నీషియన్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. జిల్లా వక్ఫ్‌బోర్డు అధ్యక్షుడు ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగఫలం

ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్రం వచ్చిందని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పేర్కొన్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ఆయన జాతీయజెండాలను ఆవిష్కరించారు. కంబాలచెరువు సెంటర్‌లోని జక్కంపూడి రామ్మోహనరావు విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. అప్సర థియేటర్ వెనక హజరత్‌వలీ జల్ జలీషా షాదీఖానాలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపును ప్రారంభించారు. 49వ డివిజన్‌లో వైఎస్సార్ సీపీ పార్లమెంట్ ఎస్సీసెల్ అధ్యక్షుడు మాసా రామజోగ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు.

- నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో జాతీయజెండాను కమిషనర్ కె.దినేష్ కుమార్ ఆవిష్కరించారు. రుడా చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- స్థానిక మెయిన్ రోడ్డులోని గాంధీ, నెహ్రూ విగ్రహాల వద్ద జాతీయ పతాకాన్ని డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు ఎగురవేశారు. దేవీచౌక్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో, కోటగుమ్మం సెంటర్లో జరిగే వేడుకల్లో వైఎస్సార్ సీపీ సీఈసీ సభ్యుడు, ఏపీఐఐసీ మాజీ చైర్మన్ శ్రీఘాకోళ్లపు శివరామ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.
- ది జాంపేట కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌లో బ్యాంకు చైర్మన్ బొమ్మన జయకుమార్, ఎమ్మెస్సార్ హైటెక్ బస్టాండ్ దగ్గర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో వేడుకల్లో రుడా చైర్‌పర్సన్ షర్మిలా రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ధవళేశ్వరం: పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ కె.మంగాదేవి, పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ కార్యదర్శి డి.సూరిబాబు, వాడపేట ప్రాథమికోన్నత పాఠశాలలో సచివాలయం కన్వీనర్ తలారి వరప్రసాద్, స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం వద్ద గోదావరి లయన్స్ క్లబ్ డైరెక్టర్ మేకా శ్రీరామచంద్రమూర్తి, సీతా కార్యాలయం వద్ద సీతా ఆర్ సతీష్ కుమార్, ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయం వద్ద ఎస్ఈ జి.శ్రీనివాసరావు, హెడ్‌వర్క్స్ కార్యాలయం వద్ద ఈఈ కాశీ విశ్వేశ్వరరావు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.



కడియం హైస్కూల్లో జెండా వందనం చేస్తున్న గిరజాల బాబు తదితరులు



నర్సరీ అసోసియేషన్ కార్యాలయంలో..

కలెక్టరేట్‌లో..



కలెక్టరేట్‌లో స్వాతంత్య్ర వేడుకలలో పాల్గొన్న కలెక్టర్ మాధవీలత తదితరులు

సీటీఆర్ఐ: కలెక్టరేట్‌లో కలెక్టర్ మాధవీలత, ఇతర అధికారులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్, సహాయ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్, డీఆర్వో జి.నరసింహులు పాల్గొన్నారు. తిలక్‌రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి వాసు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

కార్మికుల సంక్షేమానికి నిరంతర కృషి



ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు అందజేస్తున్న కేశవభట్ల శ్రీనివాసరావు

రాజమహేంద్రవరం సిటీ: ఆటో డ్రైవర్లు, రైల్వే కార్మికుల సంక్షేమానికి కేశవభట్ల చారిటబుల్ ట్రస్ట్ నిరంతర కృషి చేస్తోందని ట్రస్ట్ చైర్మన్ కేశవభట్ల శ్రీనివాసరావు అన్నారు. రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్య్ర వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రైల్వే కార్మికులు, ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు, వాటర్ బాటిళ్లు, దుప్పట్లను ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐఆర్ జనరల్ సెక్రటరీ మర్రి రాఘవయ్య నేతృత్వంలో రైల్వే కార్మికుల సంక్షేమానికి నిరంతరం కృషి చేద్దామన్నారు. అనంతరం రైల్వే స్టేషన్ ఆవరణలో జరిగిన వేడుకల్లో పాల్గొని, ఆటో డ్రైవర్లకు ఖాకీచొక్కాలు, సఫాయివాలా, లైసెన్స్ పోర్టర్లు, రైల్వే కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. రైల్వేస్టేషన్ ఆటో యూనియన్ నిర్వహించిన వేడుకలకు హాజరయ్యారు. కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ గంగా ప్రసాద్, ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ సైదయ్య, హెల్త్ ఇన్‌స్పెక్టర్ శ్రీరాములు, సీటీఐ చంద్రమౌళి, సీఎన్‌డబ్ల్యూ సత్యనారాయణ, స్టేషన్ ఓఎస్ ధర్మాల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

నగదు కాజేశారంటూ ఫిర్యాదు

రంగంపేట: పొలం అమ్ముతామని చెప్పి నమ్మించి నగదు కాజేసి మోసం చేశారంటూ ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు. మంగళవారం రాత్రి ఆయన చెప్పిన వివరాల ప్రకారం రంగంపేట మండలం ఈలకొలను గ్రామానికి చెందిన లంక చంద్రన్న, అతని సోదరుడు లంక వీరబాబులు 2014వ సంవత్సరంలో సర్వే నంబరు 10/4, 18/2 లో ఆరు కుంచాల వ్యవసాయ భూమి అమ్ముతామని చెప్పి తమ వద్ద నుంచి రూ.8.05 లక్షలు అడ్వాన్సుగా తీసుకుని, పొలం రిజిస్ట్రేషన్ చేయకుండా కాలయాపన చేస్తున్నారని అదే గ్రామానికి చెందిన కమిడి చక్రం ఫిర్యాదుచేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

దాడి చేశారంటూ..

రంగంపేట: తన భర్త లంక చంద్రన్న, కుమారుడు లంక రాజాశివమణికంఠలు ఇంటిలో లేనప్పుడు కొందరు తమ ఇంటిపై దాడిచేసి చంపుతామని బెదిరించారని లంక చంద్రమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు. మంగళవారం రాత్రి ఆయన చెప్పిన వివరాల ప్రకారం మంగళవారం ఈలకొలను గ్రామానికి చెందిన కడిమి రమణ, కడిమి రామ గోవిందు, కడిమి సాయి, కడిమి ఏసు, కడిమి బుజ్జియ్య, నాగవరపు వీరబాబు, నాగవరపు సత్య, కమిడి కనకమహాలక్ష్మిలు పొలం రిజిస్ట్రేషన్ విషయమై ఇంట్లోకి చొరబడి మారణాయుధాలతో దాడి చేసి చంపుతామని బెదిరించారంటూ లంక చంద్రమ్మ ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

యోగా సాధనతో ఆరోగ్యం



పిరమిడ్‌లో ధ్యానం చేస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

రాజానగరం: ప్రస్తుత యాంత్రిక జీవితంలో ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిరక్షణకు, ఏకాగ్రతకు యోగా సాధన ఎంతో అవసరమని స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. స్థానిక శ్రీనివాస ఎవెన్యూస్ ఆవరణలో నూతనంగా నిర్మించిన షిరిడీ సాయిబాబా ధ్యాన మందిరం, పిరమిడ్‌లను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పిరమిడ్‌లో కొద్దిసేపు యోగా సాధన చేశారు. కార్యక్రమంలో నెడ్‌క్యాప్ డైరెక్టర్ గండి నానిబాబు, పిరమిడ్ నిర్వాహకులు, యోగా సాధకులు సంగిశెట్టి శ్రీనివాస రావు పాల్గొన్నారు.

దివ్యాంగుల సెల్ విభాగాల అధ్యక్షులు

రాజానగరం: నియోజకవర్గంలోని మండలాల్లో వైఎస్సార్ సీపీ దివ్యాంగుల సెల్ విభాగాలకు అధ్యక్షులను స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు జక్కంపూడి రాజా మంగళవారం ప్రకటించారు. రాజానగరానికి దాసరి రాంబాబు (కొత్తతుంగపాడు), కోరుకొండకు పంతం లోవరాజు (గాదరాడ), సీతానగరానికి సుధ లక్ష్మణ్ (రాపాక) నియమితులయ్యారు.

మరింత అద్భుతంగా రాజమహేంద్రవరం



పుష్కర్ ప్లాజా ప్రారంభోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఎంపీ భరత్‌రామ్, కలెక్టర్ మాధవీలత తదితరులు

రాజమహేంద్రవరం సిటీ: చారిత్రక నగరాన్ని మరింత అద్భుతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు ఎంపీ మార్గాని భరత్‌రామ్, కలెక్టర్ మాధవీలత అన్నారు. నగరపాలక సంస్థ సాధారణ, నేషనల్ క్లీన్ ఎయిర్ పథకం నిధులతో నిర్మించిన గ్రాండ్ ట్రంక్ రోడ్ ఫౌంటైన్, వై.జంక్షన్ వద్ద ఫౌంటైన్, పుష్కర ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన పుష్కర్ ప్లాజాలను ఎంపీ, కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్‌రామ్ మాట్లాడుతూ నగర సౌందర్యాన్ని మరింత పెంచేలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కంబాలచెరువును అన్ని హంగులతో సుందరీకరణ చేస్తున్నామన్నారు. ఏకేసీ కాలేజీ, చౌడేశ్వర నగర్‌లో గల పార్కులను థీమ్ పార్కులుగా అభివృద్ధి చేస్తామన్నారు. కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ నగరంలో ఇప్పటికే ఈట్ స్ట్రీట్, హ్యాపీ స్ట్రీట్‌తో పాటు వివేకానంద జంక్షన్‌ను దండిమార్చ్ జంక్షన్‌గా అభివృద్ధి చేశామన్నారు. కమిషనర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో నగర పాలక సంస్థ పరిధిలో మరిన్ని సుందరీకరణ, అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో జేసీ ఎన్.తేజ్ భరత్, సహాయ కలెక్టర్ యశ్వంత్ కుమార్, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పీఎం సత్యవేణి, డిప్యూటి కమిషనర్ జి.సాంబశివరావు, సిటీ ప్లానర్ వైబీఆర్ చంద్రబోస్, సూపరింటెండెంట్ ఇంజినీర్ జి.పాండురంగారావు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎ.వినూత్న పాల్గొన్నారు.

అకాల వర్షంతో అవస్థలు



హైటెక్ బస్టాండ్ వద్ద నీటిలో రాకపోకలకు అవస్థలు పడుతున్న పాదచారులు



వర్షం ధాటికి నీటమునిగిన శ్యామలా సెంటర్

రాజమహేంద్రవరం సిటీ: నగరంలో మంగళవారం కురిసిన కుండపోత వర్షానికి పలు ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. కృష్ణానగర్, తుమ్మలావ, హైటెక్ బస్టాండ్ సెంటర్, శ్యామలా సెంటర్, కోరుకొండ రోడ్, పేపరు మిల్లు రోడ్, జేఎన్ రోడ్లలో మురుగుకాలువ పొంగిపొర్లాయి. తుమ్మలావ ఏరియాలో కొన్ని ఇళ్లలో నీరు చేరడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

రాజానగరంలో శాకాహార ర్యాలీ

రాజానగరం: స్థానిక పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ప్రతినిధి సంగిశెట్టి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో 108 పిరమిడ్ శక్తి క్షేత్రాల మహాయజ్ఞంలో భాగంగా రాజానగరంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. సకల జీవుల స్వేచ్ఛా స్వాతంత్య్రాలకై 'అహింస, మహాకరుణ శాకాహార సద్భావన' పేరుతో నిర్వహించిన ఈ ర్యాలీ స్థానిక షిరిడీ సాయిబాబా ఆలయం నుంచి ప్రారంభమై గాంధీబొమ్మ సెంటర్, ఏడీబీ రోడ్డు కూడలి, జాతీయ రహదారి, సూర్యారావుపేట మీదుగా సాగింది. సాయిబాబా ఆలయం, బస్టాండ్, గాంధీ బొమ్మ సెంటర్లలో మానవహారాలుగా ఏర్పడి శాకాహార ఆవశ్యకతను వివరిస్తూ నినాదాలిచ్చారు. పిరమిడ్ సేవాదల్ ఏపీ అధ్యక్షుడు వల్లూరి శివ, కాకినాడ జిల్లా కార్యదర్శి అనిత, కోనసీమ కన్వీనర్ వి. శ్రీనివాస్, పశ్చిమ గోదావరి జిల్లా కన్వీనర్ మేకా వెంకటేశ్వరరావు, ఆయా జిల్లాల నుంచి వచ్చిన పిరమిడ్ మాస్టార్లతోపాటు రాజానగరం, రంగంపేట, గండేపల్లి, కోరుకొండ, సీతానగరం, జగ్గంపేట, పెద్దాపురం, అనపర్తి, రాజమహేంద్రవరం మున్నగు ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో వచ్చిన యోగ సాధకులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.